TELTEL/2022/83842

PRABHATA GAMANAM

# ప్రభాత గమనం

తెలుగు దినపత్రిక

మంగళవారం 31, మార్చి 2026 | వరంగల్ | సంపుటి :04 | సంచిక :197 | పేజీలు :4 | వెల. 3/-



2

## వలస కార్మికుల పిల్లలకు విద్యా కానుక



2


# రూ. 73.14 కోట్లు

## కేసముద్రం మున్సిపల్ బడ్జెట్

- మొత్తం ఖర్చులు రూ. 68.75 కోట్లు
- ఏకగ్రీవంగా ఆమోదించిన పాలకవర్గం
- ఆస్తి పన్నులపై రూ.3.93 కోట్ల అంచనా
- నిర్వహణ ఖర్చులు రూ.3.80 కోట్ల అంచనా
- మున్సిపల్ ఆదాయాన్ని పెంచేందుకు కృషి
- సమావేశంలో చైర్ పర్సన్ బానోత్ సునీత

కేసముద్రం మున్సిపల్ వార్షిక బడ్జెట్ ను రూ. 73.14 కోట్లతో ప్రవేశపెట్టగా పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత ఆధ్వర్యంలో 2026 - 27 వార్షిక బడ్జెట్ సమావేశం నిర్వహించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను ఆర్థిక సంవత్సరం సవరణ అంచనా సాధారణ ఆధాయం రూ. 73 కోట్ల 14లక్షలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ప్రవేశ పెట్టిన బడ్జెట్ ని ఆమోదించడంతో పాటు ఈ ఆర్థిక సంవత్సరంలో పన్నులు పన్నులేతర ఆదాయం రూ. 3.93 కోట్ల ఆధాయం వస్తుందని అంచనా వేశారు.ఈ వార్షిక సంవత్సరానికి గాను వ్యయం రూ. 3.80 కోట్లుగా అంచనా వేశారు.

— కేసముద్రం, ప్రభాత గమనం



## 'పారాక్వాట్' గడ్డి మందుపై నిషేధం

- నిషేధిస్తూ అసెంబ్లీలో తీర్మానం..
- రైతుల ప్రాణాలు తీస్తున్న 'పారాక్వాట్'
- ఫలించిన బోయినపల్లి వినోద్ కుమార్ కృషి

04

## ఎస్సీ నిరుద్యోగ యువతకు సబ్సిడీతో వాహనాలు

- 90 శాతం రాయితీతో ఈవీ బైక్ లు
- ఏప్రిల్ 8లోగా దరఖాస్తు చేసుకోవాలి : అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో

04

## మండలి నుంచి బీఆర్ఎస్ ఔట్



04

## జనగణన సమర్థవంతంగా నిర్వహించాలి

- డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోళీకేరి

# గణపతి గారూ.. జనజీవనంలోకి రండీ

- ఇదే మీకు చివరి అవకాశం
- లొంగిపోతేనే గౌరవప్రదమైన జీవితం
- మావోయిస్టు పార్టీ అగ్రనేతకు డీజీపీ శివధర్ రెడ్డి పిలుపు

4



అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు హింసా మార్గాన్ని విడనాడి, జనజీవన స్రవంతిలో కలిసి గౌరవప్రదమైన జీవితం కొనసాగించాలని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి సోమవారం చిట్టచివరి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం విధించిన గడువు రేపటితో ముగియనున్న నేపథ్యంలో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. ముఖ్యంగా మావోయిస్టు అగ్రనేత గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణ్ రావు ఆరోగ్యం క్షీణించిందనే సమాచారం తమ వద్ద ఉందని వెల్లడించారు. గణపతి వెంటనే లొంగిపోవాలని, ఆయన లొంగిపోతే ప్రభుత్వ ఖర్చులతోనే పూర్తిస్థాయిలో మెరుగైన వైద్యం అందిస్తామని డీజీపీ ఈ సందర్భంగా భరోసానిచ్చారు. గణపతితో పాటు అజ్ఞాతంలో ఉన్న మరో ఏడుగురు ముఖ్య నేతలు కూడా వెంటనే లొంగిపోవాలని డీజీపీ విజ్ఞప్తి చేశారు.

— ప్రభాత గమనం, హైదరాబాద్ :

మంగళవారం
31.03.2026
www.prabhatagamanam.com
ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక




# రూ. 73.14 కోట్లు

## కేసముద్రం మున్సిపల్ బడ్జెట్

- మొత్తం ఖర్చులు రూ. 68.75 కోట్లు
- ఏకగ్రీవంగా ఆమోదించిన పాలకవర్గం
- ఆస్తి పన్నులపై రూ.3.93 కోట్ల అంచనా
- నిర్వహణ ఖర్చులు రూ.3.80 కోట్ల అంచనా
- మున్సిపల్ ఆదాయాన్ని పెంచేందుకు కృషి
- సమావేశంలో చైర్ పర్సన్ బానోత్ సునీత

కేసముద్రం మార్చి 30(ప్రభాత గమనం): కేసముద్రం మున్సిపల్ వార్షిక బడ్జెట్ ను రూ. 73.14 కోట్లతో ప్రవేశపెట్టగా పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత ఆధ్వర్యంలో 2026 – 27 వార్షిక బడ్జెట్ సమావేశం నిర్వహించారు. 2026–27 ఆర్థిక సంవత్సరానికి గాను ఆర్థిక సంవత్సరం సవరణ అంచనా సాధారణ ఆధాయం రూ. 73 కోట్ల 14లక్షలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ప్రవేశ పెట్టిన బడ్జెట్ ని ఆమోదించడంతో పాటు ఈ ఆర్థిక సంవత్సరంలో పన్నులు పన్నులేతర ఆదాయం రూ. 3.93 కోట్ల ఆధాయం వస్తుందని అంచనా వేశారు.ఈ వార్షిక సంవత్సరానికి గాను వ్యయం రూ. 3.80 కోట్లుగా అంచనా వేశారు.

### - మున్సిపల్ ఆదాయం పెంపునకు కృషి : బానోత్ సునీత...

కేసముద్రం మున్సిపాలిటీలో ఆధాయం పెంపుకు కృషి చేయడం జరగుతుందని చైర్ పర్సన్ బానోత్ సునీత అన్నారు. ఇందుకోసం పాలకవర్గ సభ్యులందరు సహకరించాలని కోరారు. ఆధాయం పెంపుతో ప్రజా సమస్యల పరిష్కారానికి ఆస్కారం దక్కుతుందని అన్నారు. మున్సిపల్ గ్రాంట్స్ తో పాటు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ నిధులను కూడా తెచ్చుకుని అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అల్లం రామ, వార్డ్ కౌన్సిలర్లు సుజాత,కిషోర్, కృష్ణ, శరత్, రాజమణి,వినయ్ రెడ్డి,సుభద్ర, భారతి, వీరేష్, రాము, అరుణ కుమారి,ఉమా, కమీషనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...




# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### - కందునూరి శ్రీనివాస్

గార్ల మార్చి 30(ప్రభాత గమనం): హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని సిఐటియు జిల్లా అధ్యక్షులు కందునూరి శ్రీనివాస్ అన్నారు. సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న ఆశా కార్యకర్తలు, యూనియన్ నాయకులపై ప్రభుత్వం పోలీసుల ద్వారా దమనకాండను ప్రయోగించి, అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గమని సిఐటియు జిల్లా అధ్యక్షులు కందునూరి శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు. హైదరాబాద్‌లో ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనను భగ్నం చేసి, కార్యకర్తలను పోలీస్ స్టేషన్లకు తరలించడాన్ని నిరసిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం గార్ల మండల కేంద్రంలోని నెహ్రూ సెంటర్లో నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కందునూరి శ్రీనివాస్ మండిపడ్డారు. గత పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఆశాలకు ఫిక్స్డ్ వేతనం ఇవ్వకుండా మోసం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిలో పయనించడం శోచనీయమని విమర్శించారు. మండల కేంద్రాల్లో ఆందోళనలు, వంటా–వార్పు, కలెక్టరేట్ ముట్టడి వంటి కార్యక్రమాలు చేసినా ప్రభుత్వం స్పందించలేదని. తీరా హైదరాబాద్‌లో నిరసన తెలుపుతుంటే అణచివేయడం ప్రభుత్వ అసమర్థ పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలిపే హక్కును కాలరాస్తూ, మహిళా కార్యకర్తలను అరెస్టు చేయడం ప్రభుత్వ నియంతృత్వ పోకడలకు అద్దం పడుతోంది. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ నాయకులు మరియు కార్యకర్తలు పి. రమాదేవి, నమ్మి, ఎం. రమణ, కౌసల్య, సుజాత, విజయలక్ష్మి, రేణుక, నీలమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు పోరాటం ఆపబోమని వారు స్పష్టం చేశారు.

# ఏసీబీకి వలలో ఎస్సై

### రూ.20 వేలు లంచం తీసుకుంటూ పట్టివేత




ప్రభాత గమనం, నాగర్ కర్నూల్ : తిమ్మాజిపేట ఎస్సై ఏసీబీకి పట్టుబడ్డారు. ఒక కేసుకు సంబంధించి ఈనెల 7న ఒక వ్యక్తి నుంచి రూ. 30 వేలు లంచం ఎస్సై డిమాండ్ చేశాడు. ఈ మేరకు సోమవారం రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా సోమవారం మహబూబ్ నగర్ ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ ఆధ్వర్యం లో అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించి ఏసీబీ డీఎస్పీ వివరాలు వెల్లడించారు. ఇసుక సరఫరా చేస్తున్న ఓ వ్యక్తికి సంబంధించిన ట్రాక్టర్, జేసీబీని పట్టుకొని ఈనెల 5న ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి కేసు నమోదు చేసి వివరాలను నాగర్ కర్నూల్ జిల్లా మైనింగ్ అధికారులకు తెలిపారు. మైనింగ్ అధికారులు ఆ వాహనాలకు రూ. 60 వేలు ఫైన్ వేశారు. ఈ డబ్బులను ఈనెల 7న చెల్లించి వాహనాల రిలీజ్ కోసం పత్రాలను తెచ్చి ఎస్సైకి అందజేశాడు. అయితే ఎస్సై రూ. 30 వేలు ఇస్తేనే వాహనాలను విడుదల చేస్తామని డిమాండ్ చేశారు. దీంతో విసిగిపోయిన బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. అన్ని ఆధారాలతో ఏసీబీ అధికారులు సోమవారం పోలీస్ స్టేషన్‌కు చేరుకొని ఎస్సైని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ బాలకృష్ణ వెల్లడించారు.

# పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

### - మాజీ సర్పంచుల వేడుకలు

గార్ల మార్చి 30(ప్రభాత గమనం): తమ హయాంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని గార్ల మండలానికి చెందిన మాజీ సర్పంచులు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం నాడు పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, రాష్ట్ర మాజీ సర్పంచుల సంఘం పిలుపు మేరకు 'చలో అసెంబ్లీ'కి బయలుదేరిన గార్ల మండల మాజీ సర్పంచులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గతంలో గ్రామాల్లో సొంత నిధులు, అప్పులు తెచ్చి మరీ అభివృద్ధి పనులు చేశామని, కానీ ప్రభుత్వం నేటికీ ఆ బిల్లులను చెల్లించడం లేదని మాజీ సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ హామీలు నీటి మూటలుగానే మిగిలిపోయాయని, అప్పుల వాళ్ల ఒత్తిడి తట్టుకోలేకపోతున్నామని వారు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు గార్ల మండలం నుండి మాజీ సర్పంచులు బానోత్ బాలు నాయక్, ధారావత్ శక్రు, నూనావత్ నరసింహ అతి కష్టం మీద పోలీసుల కళ్లు గప్పి హైదరాబాద్ వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే, ముందస్తు సమాచారంతో నిఘా ఉంచిన పోలీసులు, వారిని వ్యూహాత్మకంగా అడ్డుకొని అదుపులోకి తీసుకు న్నారు. మేము దొంగతనాలు చేయడానికి వెళ్లడం లేదు.. మా కష్టార్జితం కోసం, గ్రామాల్లో చేసిన పనుల బిల్లుల కోసం శాంతియుతంగా నిరసన తెలపడానికి వెళ్తుంటే అరెస్ట్ చేయడం అన్యాయం అని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.






# జనగణన సమర్థవంతంగా నిర్వహించాలి

### - డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోళీకేరి

మహబూబాబాద్ మార్చి 30(ప్రభాత గమనం): సోమవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా జనగణన అధికారులతో జనగణన, ఇళ్ల గణన ప్రక్రియలు, మ్యాప్ తయారీ, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా జిల్లా స్థాయిలో చేపట్టాల్సిన ముందస్తు ఏర్పాట్లు, సిబ్బంది శిక్షణ, డేటా సేకరణ విధానాలు వంటి అంశాలపై కలెక్టర్లకు సూచనలు అందించారు. జనగణన కార్యక్రమంలో భాగంగా ఇళ్ల గణన ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని, ప్రక్రియ నిర్వహణ, సాంకేతికత వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, గణన చేయాలని తెలిపారు. యాప్ నిర్వహణలో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించి ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. మండలాల వారీగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం చేపట్టాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ రెవెన్యు అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. జిల్లా పరిధిలో సెన్సస్ కార్యక్రమం విజయవంతం అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే శిక్షణా కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సి.పిఓ శ్రీనివాస రావు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను

# సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



మహబూబాబాద్ మార్చి 30(ప్రభాత గమనం): సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవెన్యూకె.అనిల్ కుమార్ అన్ని విభాగాల జిల్లా అధికారులు, తొర్రూరు, మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, క్రిష్ణవేణిలతో అదేవిధంగా మండల అధికారులతో గూగుల్ మీట్ ద్వారా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం వచ్చిన దరఖాస్తుదారులతో కలెక్టర్ స్వయంగా ఫిర్యాదులు తీసుకొని వారి యొక్క వినతులను సవివరంగా విని సంబంధిత విభాగాల అధికారులకు వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పెండింగ్ ఫైళ్లను, ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి తక్షణమే క్లియర్ చేయాలని, కార్యాలయాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలకు జవాబుదారీ తనంగా ఉంటూ సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు.ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన వసతి గృహాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పిల్లలతో కలిసి బ్రేక్ ఫాస్ట్ ,భోజనం, డిన్నర్ చేయాలని, ఏమైనా సమస్యలు ఉంటే అక్కడికక్కడే వెంటనే పరిష్కరించాలని తెలిపారు.ఈ సందర్భంగా ఇనుగుర్తి మండలం చిన్నముప్పారం కు చెందిన గుండ్ల ఉపేందర్ తాను ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూమి వేరొకరి పేరు మీద పట్టా మార్పు జరిగిందని అట్టి భూమి తిరిగి తన పేరు మేరు మీద మార్పు చేసి పట్టా పాసు పుస్తకము ఇప్పించి న్యాయం చేయాలని కోరారు.గంగారం మండలం దుబ్బగూడెం గ్రామానికి చెందిన గ్రామస్తులు స్థానికంగా ఉన్న ఫర్టిలైజర్ దుకాణ యజమానులు ఎరువులను ఎక్కువ ధరలకు అమ్ముతున్నారని, అదేవిధంగా తమ గ్రామానికి కేటాయించిన మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని వేరే గ్రామానికి తరలించారని తమపై అధిక వడ్డీ వ్యాపారం చేస్తున్నారని, మొక్క జొన్న తక్కువ ధరకు కొనుగోలు చేసి చెల్లిస్తున్నారని అట్టి ఫర్టిలైజర్ యజమానులపై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.

గార్ల మండలం బాలాజీ తండ కు చెందిన సరోజ తనకు గతంలో ఇందిరమ్మ ఇల్లు వచ్చినట్లు రికార్డులో చూపిస్తుందని కానీ ఇప్పటివరకు తనకు ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ కాలేదని రికార్డులను పరిశీలించి తనకు ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా న్యాయం చేయాలని కోరారు.సీరోలు మండలం సీత్లా తండ గ్రామ పంచాయతీ అందనాల వీడు కు చెందిన అంగోతు లచ్చు తనకున్న 2.20 ఎకరాలకు 2024 సంవత్సరము నుండి ఇప్పటివరకు తన ఖాతాలో రైతు భరోసా డబ్బులు జమ అవట్లేవని పరిశీలించి తనకు రైతు భరోసా డబ్బులు ఇప్పించగలరని కోరారు. ప్రజావాణి లో వచ్చిన (168) దరఖాస్తులను సంబందిత శాఖల అధికారులకు సత్వర పరిష్కారానికి ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జడ్పీ సీఈవో పురుషోత్తం, అన్ని విభాగాల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# 'పారాక్వాట్' గడ్డి మందుపై నిషేధం

- నిషేధిస్తూ అసెంబ్లీలో తీర్మానం..
- రైతుల ప్రాణాలు తీస్తున్న 'పారాక్వాట్'

ప్రభాత గమనం, హైదరాబాద్ : రైతుల పాలిట ప్రాణాంతకంగా మారిన 'పారాక్వాట్' గడ్డి మందును తెలంగాణ ప్రభుత్వం నిషేధించింది. బీఆర్ఎస్ బోయినపల్లి వినోద్ కుమార్, ఇటీవల సినీ నటుడు రాహుల్ రామకృష్ణ పారాక్వాట్ దుష్పరిణామాలపై గళమెత్తిన నేపథ్యంలో.. రైతుల ప్రాణాలు బలిగొంటున్న ఈ గడ్డి మందును నిషేధిస్తూ సోమవారం అసెంబ్లీలో రేవంత్ రెడ్డి సర్కార్ తీర్మానం చేసింది. తద్వారా ఈ హానికర రసాయనం నుండి రాష్ట్రంలోని రైతాంగానికి ఉపశమనం లభించనుంది. పలు దుష్పరిణామాలతో ప్రాణాంతకంగా మారిన పారాక్వాట్ గడ్డి మందు నిషేధాన్ని రైతులు స్వాగతిస్తున్నారు. ఈ మందును నిషేధించాలని గత రెండు నెలలుగామాజీ ఎంపీ, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బోయినపల్లి వినోద్ కుమార్ పోరాడారు. హానికరమైన ఈ గడ్డి మందు వల్ల తలెత్తుతున్న దుష్పరిణామాలు, వందల సంఖ్యలో ప్రజలు, యువతి, యువకులు ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని వినోద్ కుమార్ గళమెత్తారు. పారాక్వాట్‌ను తక్షణమే నిషేధించాలని ఆయన పలు పత్రికల్లో వ్యాసాలతో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచారు. ఈ గడ్డి మందును నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని వినోద్ కుమార్ స్వాగతించారు.




## ఆశా వర్కర్ల సమస్యలను

# పరిష్కరించాలి

- సిఐటీయూ మండల కార్యదర్శి జల్లె జయరాజ్

కేసముద్రం మార్చి 30(ప్రభాత గమనం): ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజ్ డిమాండ్ చేశారు. సోమవారం కేసముద్రం మండల కేంద్రంలో ఆశా వర్కర్ల యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి పందుల ఉపేంద్ర ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జల్లే జయరాజ్ మాట్లాడుతూ..గత 16 రోజులుగా సమ్మె చేస్తున్న ఆశా వర్కర్లకు వెంటనే వేతనం పెంచాలన్నారు.ప్రభుత్వం సమ్మె చేసిన సందర్భంగా రూ. 18 వేల రుపాయల గౌరవ వేతనం ఇస్తామని చెప్పి నేడు ఇంతవరకు ఇవ్వలేదన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం ఆశా వర్కర్లను అన్ని విధాల ఉపయోగించుకుంటూ వారికి వేతనం ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ముఖ్యంగా కరోనా కష్ట కాలంలో ఆశా వర్కర్ల పనితీరు అద్భుతం అన్నారు. ఇల్లు ఇల్లు తిరిగి జ్వరాలు ఏ సమస్యలు లేకుండా అన్ని పరీక్షలు చేస్తూ వారికి మందులు ఇస్తూ ఒక అమ్మ లెక్క ప్రజలందరినీ చూసుకుంటున్న ఆశా వర్కర్లను ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందన్నారు. ఆశా వర్కర్ల సేవలు మరువలేనివి అన్నారు.గర్భిణీ స్త్రీలను హాస్పెటల్కు తీసుకురావడం వారిని సరిగా మందులు ఇచ్చే విధంగా చూడడం అన్ని పనులు ఆశా వర్కర్లే చేస్తున్నారని వారు తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం వారికి రూ.18 వేల రుపాయల వేతనం ఇస్తామని హామీ ఇచ్చిందో వెంటనే ఇవ్వాలన్నారు.వీటితో పాటు 10 లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పించాలని తెలిపారు.అలాగే రిటైర్మెంట్ బెనిఫిట్స్, సీనియార్టీ ప్రకారం ఆశాలను ఏఎన్ఎం పోస్టులలో పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో చలో అసెంబ్లీ నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కే.పూలమ్మ, నాగమణి,కోమల,స్పందన, సువర్ణ, రమ,సరిత, సుజాత,జ్యోతి,శిరీష,అనిత, దేవేంద్ర,మల్లేశ్వరి,అలీమా,శారద,సునీత తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెరకుంటను పరిరక్షించాలి

- ఉప్పరపల్లి ముదిరాజ్ లు వేడుకోలు
- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన మత్స్యకారులు



కేసముద్రం మార్చి 30(ప్రభాత గమనం): కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామ శివారులోని వడ్డెరకుంట చెరువు ఆక్రమణకు గురైందని, కబ్జాకోరుల చెర నుంచి విడిపించాలని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మత్స్యకారులు ప్రజావాణిలో సోమవారం నాడు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉప్పరపల్లి గ్రామంలోని వడ్డెర కుంట చెరువు పది ఎకరాల విస్తీర్ణంలో ఉండేదని తెలిపారు. మత్స్యకారులందరు ఈ వడ్డెర కుంట చెరువులోనే చేపలు పట్టుకుంటూ దశాబ్దాల కాలం నుంచి జీవనం సాగిస్తున్నారని తెలిపారు. గత ఐదేళ్లుగా వ్యవసాయం చేసుకుంటున్న సాకుతో ఓ వ్యక్తి ఆక్రమించుకున్నాడని పేర్కొన్నారు. ఇట్టి కుంటలో కంది, మొక్కజొన్న ఇతర పంటలను సాగు చేస్తున్నాడని తెలిపారు.ఆ కబ్జాకోరు చెరువు అలుగును తవ్వి నీళ్లు వెళ్లేందుకు చిన్న కల్వర్టును నిర్మించాడని చెప్పారు. వడ్డెర కుంటకు చెందిన కట్ట నేటికీ అలాగే ఉందని తెలిపారు. వడ్డెర కుంట చెరువు కబ్జాకు గురైందని పలుమార్లు స్థానిక తహసిల్దార్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు సంబంధించిన చెరువును కబ్జా చేసి దానిలో నీరు లేకుండా చేశాడని తెలిపారు. దీంతో చెరువులో నీరు లేకపోవడంతో తమ ఉపాధిని కోల్పోయామని దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఇట్టి కుంట మత్స్య పారిశ్రామిక శాఖ పరిధిలో నమోదై ఉందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కబ్జాకు గురైన వడ్డెర కుంట చెరువును విడిపించాలని ఈ సందర్భంగా వారు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జెనిగల అనిల్, వెంకన్న, రవి, సారయ్య, సందీప్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

మంగళవారం
31.03.2026
www.prabhatagamanam.com

ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక

# గణపతి గారూ.. లొంగిపోండి !

- ఇదే మీకు చివరి అవకాశం
- లొంగిపోతేనే గౌరవప్రదమైన జీవితం
- మావోయిస్టు పార్టీ అగ్రనేతకు డీజీపీ శివధర్ రెడ్డి పిలుపు



ప్రభాత గమనం, హైదరాబాద్ అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు హింసా మార్గాన్ని విడనాడి, జనజీవన స్రవంతిలో కలిసి గౌరవప్రదమైన జీవితం కొనసాగించాలని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి సోమవారం చిట్టచివరి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం విధించిన గడువు రేపటితో ముగియనున్న నేపథ్యంలో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. ముఖ్యంగా మావోయిస్టు అగ్రనేత గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణ్ రావు ఆరోగ్యం క్షీణించిందనే సమాచారం తమ వద్ద ఉందని వెల్లడించారు. గణపతి వెంటనే లొంగిపోవాలని, ఆయన లొంగిపోతే ప్రభుత్వ ఖర్చులతోనే పూర్తిస్థాయిలో మెరుగైన వైద్యం అందిస్తామని డీజీపీ ఈ సందర్భంగా భరోసానిచ్చారు. గణపతితో పాటు అజ్ఞాతంలో ఉన్న మరో ఏడుగురు ముఖ్య నేతలు కూడా వెంటనే లొంగిపోవాలని డీజీపీ విజ్ఞప్తి చేశారు. గత రెండేళ్ల కాలంలో సుమారు 721 మంది మావోయిస్టులు లొంగిపోయారని ఆయన వివరించారు. సరెండర్ అయిన ప్రతి ఒక్కరికీ వారి హోదాలతో సంబంధం లేకుండా ప్రభుత్వం తరపున అన్ని రకాల ప్రయోజనాలు కల్పించామని గుర్తు చేశారు. ఆయుధాలు వీడి వస్తే సమాజంలో తలెత్తుకుని జీవించేలా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, మెరుగైన పునరావాసం కల్పిస్తామని స్పష్టం చేశారు. కేంద్రం విధించిన డెడ్‌లైన్ మార్చి 31తో ముగియనుండటంతో ఇంకా అజ్ఞాతంలో ఉన్న వారు ఈ చివరి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని డీజీపీ శివధర్ రెడ్డి సూచించారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం ఇచ్చే రివార్డులు, ఇతర ప్రోత్సాహకాలపై పూర్తి పారదర్శకత ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. అగ్రనేతలు సైతం వృద్ధాప్యం, అనారోగ్య సమస్యల దృష్ట్యా హింసా రాజకీయాలను పక్కన పెట్టి సాధారణ పౌరులుగా జీవించేందుకు ముందుకు రావాలని కోరారు.



# వలస కార్మికుల పిల్లలకు విద్యా కానుక

- ఇటుక బట్టీల నుంచి బడి బాట వరకు..
- ఆపరేషన్ స్మైల్ తో వెలిగిన 120 మంది బాలల ముఖాలు : సీపీ సన్ ప్రీత్ సింగ్

ప్రభాతగమనం, వరంగల్: చదువుకునే పిల్లల్లోనే అసలైన ఆనందాన్ని చూడొచ్చని, వారికి సరైన రక్షణ, భద్రతతో పాటు విద్యను అందించడం చట్ట ప్రకారం ప్రతి ఒక్కరి బాధ్యతని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ (సీపీ) పేర్కొన్నారు. సోమవారం ఫోర్ట్ వరంగల్ మండలంలోని గుంటూరుపల్లి మండల ప్రాథమిక పాఠశాల ఆవరణలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (వరంగల్ పోలీస్ కమిషనరేట్), ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఇటుక బట్టీలలో పనిచేస్తున్న వలస కార్మికుల పిల్లలకు సీపీ చేతుల మీదుగా ఎడ్యుకేషనల్ కిట్లు, యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ప్రతి ఏటా పోలీస్, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో 'ఆపరేషన్ స్మైల్', 'ఆపరేషన్ ముస్కాన్' కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా పాఠశాలలకు దూరంగా ఉన్న పిల్లలను గుర్తించి, వారిని మళ్ళీ బడిలో చేర్పించడమే లక్ష్యమన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి వలస వచ్చి ఇటుక బట్టీలలో పనిచేస్తున్న కుటుంబాలకు చెందిన 120 మంది పిల్లలను గుర్తించి, వారికి ప్రత్యేక ఉపాధ్యాయుల ద్వారా విద్యాబోధన అందేలా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. వీరికి పుస్తకాలు, బ్యాగులు, యూనిఫాంలు అందించినందుకు పోలీస్ విభాగాన్ని, ఎఫ్.ఎం.ఎం సంస్థను ఆయన అభినందించారు.

## - పిల్లలతో ముఖాముఖి

కార్యక్రమంలో భాగంగా సీపీ పిల్లలతో ముఖాముఖి నిర్వహించారు. వారు ఏం చదువుతున్నారు? భవిష్యత్తులో ఏం కావాలనుకుంటున్నారు? అని అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు విద్యను అందించినప్పుడే వారి ముఖాల్లో నిజమైన చిరునవ్వు కనిపిస్తుందని ఆయన ఆకాంక్షించారు.
వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ మాట్లాడుతూ.. పిల్లల రక్షణ విషయంలో అందరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు. అడిషనల్ డీసీపీ ఎన్ రవి మాట్లాడుతూ.. ఇటుక బట్టీల యజమానులు గానీ, ఇతరులు గానీ చిన్న పిల్లలను పనిలో పెట్టుకుంటే జువైనల్ జస్టిస్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు యజమానులు సహకరించాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యాసాగర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మామునూరు ఏసీపీ వెంకటేష్, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్‌స్పెక్టర్ జె శ్యాంసుందర్, ఎస్ఐ సుధాకర్, గుంటూరుపల్లి సర్పంచ్ శ్రీకాంత్, ఉప సర్పంచ్ దండ నరేష్, ఎఫ్ఎంఎం సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ, ప్రాజెక్టు కోఆర్డినేటర్లు బత్తుల కరుణ, ఎర్ర శ్రీకాంత్, రవికుమార్, ఐజేఎం రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ ఆనంద్, సిడబ్ల్యూసి చైర్ పర్సన్ వసుధ, డిసిపిఓ ఉమా, ఎన్జీవో కోఆర్డినేటర్ శిరీష తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ నిరుద్యోగ యువతకు భారీ సబ్సిడీతో వాహనాలు

- 90 శాతం రాయితీతో ఈవీ బైక్ లు
- ఏప్రిల్ 8లోగా దరఖాస్తు చేసుకోవాలి : అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో

ప్రభాత గమనం, మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా షెడ్యూల్డు కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26 అమలుపై సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి (డీఎల్‌సీ) సమీక్షా సమావేశం జరిగింది. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎస్సీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించే పలు పథకాలపై అధికారులు, బ్యాంకర్లతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ యువత ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ప్రభుత్వం భారీ సబ్సిడీలతో వాహనాలు, సోలార్ యూనిట్లు మంజూరు చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా రూ. 1 లక్ష విలువ గల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలను 90 శాతం సబ్సిడీతో అందిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే రూ. 3 లక్షల విలువ గల త్రిచక్ర (గూడ్స్/ప్యాసింజర్) వాహనాలకు 70 శాతం, రూ. 3 నుండి 7 లక్షల విలువ గల సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ యూనిట్లకు 60 శాతం సబ్సిడీ కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాకు ఈ పథకం కింద 96 ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు, 46 త్రిచక్ర వాహనాలు, 10 సోలార్ యూనిట్లు కేటాయించినట్లు అదనపు కలెక్టర్ వివరించారు. అర్హులైన ఎస్సీ అభ్యర్థులు ఏప్రిల్ 8, 2026 లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. బ్యాంకర్లు ఈ దరఖాస్తులను వేగంగా పరిశీలించి, రుణాల మంజూరు ప్రక్రియను పూర్తి చేసి యూనిట్లను త్వరితగతిన గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్థిరమైన ఆదాయం పొందాలని కోరారు.

# మండలి నుంచి బీఆర్ఎస్ ఔట్



ప్రభాతగమనం, హైదరాబాద్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా శాసన మండలి నుంచి బీఆర్ఎస్ సభ్యులను కాంగ్రెస్ ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఒక్క రోజు సమావేశాలకు హాజరుకాకుండా బహిష్కరిస్తున్నట్లుగా మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రకటించారు.రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్ అవినీతి, అక్రమాలపై హౌస్ కమిటీ వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వం వారిని సస్పెండ్ చేసింది. అసెంబ్లీ సెషన్ ముగిసేవరకూ సమావేశాలకు హాజరుకాకుండా బహిష్కరించింది. దీంతో పొంగులేటి కంపెనీ అవినీతిపై ఇవాళ మండలిలో బీఆర్ఎస్ సభ్యులు డిమాండ్ చేశారు. పొంగులేటిని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ క్రమంలో అవినీతిపై సమాధానం చెప్పలేని కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా మండలి బీఆర్ఎస్ సభ్యులను సస్పెండ్ చేసింది. తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే ఇలా మండలి సభ్యులపై సస్పెన్షన్ వేటు పడటం ఇదే తొలిసారి కావడం గమనార్హం. కాగా, సస్పెన్షన్‌కు నిరసగా బీఆర్ఎస్ మండలి సభ్యులు చైర్మన్ పోడియం వద్ద నిరసన తెలిపారు. ఈ క్రమంలో మండలి సభ్యులను మార్షల్స్ బలవంతంగా లాక్కెళ్లారు.

printed, Published and Owened by PANDULA RAVICHANDER at H.NO 1-67/16/B/R NTR NAGAR COLONY KESAMUDRAM VILLEGE, MAHABUBABAD, TELANGANA, 506001. Editor. P. Ravichander★Email:www.prabhatagamanam.com ★ RNI NO TELTEL/2022/83842. cell: 7780470374